రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్
వార్త



## ఆయిల్ పామ్ రైతులకు అవగాహన కల్పించాలి : కలెక్టర్

**వికారాబాద్, ప్రభాతవార్త :** ఆయిల్ పామ్ రైతులకు అవగాహన కల్పించి, ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాలు నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు పంట నిర్వహణ, ఆధునిక సాగు పద్ధతులు, వాతావరణ మార్పుల ప్రభావంపై అవగాహన కల్పించాలని అన్నారు.

**కిరాణ హోల్‌సేల్ దుకాణాల తనిఖీ**

జిల్లా కేంద్రంలోని కిరాణా హోల్‌సెల్ దుకాణాలను బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. ఆహార పదార్థాల సరుకుల నాణ్యత, లైసున్సుల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, పట్టణంలోని 14 దుఖాణాలను తనిఖీ చేయగా, 9 దుకాణాలకు ఫుడ్ లైసెన్సులు ఉన్నాయని, మిగతా 5 దుకాణాలకు కొత్త లైసెన్సులు జారీ చేసినట్లు తెలిపారు. తిను పదార్థాలకు సంబంధించిన సరుకులు విక్రయించే వ్యాపారులు తప్పనిసరి ఫుడ్ లైసెన్సులు పొందాలని సూచించారు.




మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

# డ్రగ్స్ దందాపై యుద్ధం

### అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలి

### అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 15, ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాల వ్యసనం సమాజానికి, యువత భవిషత్‌కు తీరని నష్టాన్ని కల్గిస్తుందని, డ్రగ్స్ నివారణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో మాదక ద్రవ్య నిర్మూలన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖల అధికారులు ప్రతి నెల బాలుర హాస్టల్స్‌లో అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులతో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై వైద్య శాఖ వారు తగిన విధంగా అవగాహన కల్పించాలని అవసరమైన మేరకు వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. డ్రగ్స్ వాడకంతో కలిగే మానసిక, శారీరక సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. పోలీసు శాఖ వారు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, సున్నితమైన ప్రదేశాలలో సమర్ధవంతమైన నిఘాతో డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రత్యేక నిఘాతో పర్యవేక్షించాలన్నారు. సంబంధిత శాఖల వారు ప్రణాళిక కార్యచరణ ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నిర్వహించిన కార్యక్రమాల వివరాలను తెలియజేయాలని ఆయన ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లాను ముందు ఉంచాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్‌కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పద్మజా, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ మౌనిక, అడిషనల్ డిసిపిలు, కుత్బుల్లాపూర్ పురుషోత్తం, కూకట్‌పల్లి సుదర్శన్ పాల్గొన్నారు.

## షాబాద్ ఘటన కనువిప్పు కావాలి

### డ్రగ్స్, బెట్టింగ్ యాప్‌లపై చర్యలు తీసుకోండి

### చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచన 3

# యాసంగికి ఎట్లా?




**ప్రశ్నార్థకంగా 50 వేల ఎకరాల సాగు**

**భారీ వర్షాలు లేక అన్నదాతలు దిగాలు**

**డెడ్‌స్టోరేజీకి చేరిన కోటపల్లి ప్రాజెక్టు**

★ నిరుడు ఆగస్టు నాటికి ఓవర్‌ఫ్లో
★ వానాకాలం ఇంకో రెండు నెలలే
★ ఆగస్టు, సెప్టెంబరుపైనే ఆశలన్నీ!

### కొంశెట్టిపల్లి, అల్లాపూర్, జిన్నగుర్తి ప్రాజెక్టుల పరిస్థితీ ఇంతే..

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రకృతి కన్నెర్ర జేస్తోంది. ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నెలకొన్నాయి. నీటి వనరులు ఎండు ముఖం పట్టాయి. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు డెడ్ స్టోరేజీకి చేరుకున్నాయి. సీజన్ వచ్చి 40 రోజులు గడిచినా పెద్దగా వర్షాలు కురియలేదు. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులకు చుక్కనీరు చేరలేదు. వికారాబాద్ జిల్లాలో అక్టోబరులో యాసంగి పంటలు వేసుకోవడం కష్టతరమేనని సందేహాలు వస్తున్నాయి. ఇప్పటి వరకు భారీ వర్షాలు కురియక రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. మరో రెండున్నర నెలలు మాత్రమే వానాకాలం మిగిలివున్నది. భారీ వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. జిల్లాలో భారీ ప్రాజెక్టులకు అనుకూలం లేనందున మధ్యతరహా ప్రాజెక్టులు నిర్మించారు. అందులో కోటపల్లి ప్రాజెక్టు ఒక్కటే కాస్త పెద్దది. దీని కింద 9200 ఎకరాల ఆయకట్టు భూములున్నా ఏనాడూ 6 వేల ఎకరాలను కూడా తడపలేదు. 24 అడుగుల సామర్థ్యం గల కోటపల్లి ప్రాజెక్టులో ఇప్పటి వరకు చుక్క నీరు చేరలేదు. ప్రస్తుతం డెడ్‌స్టోరేజీకి చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. నిరుడు ఆగస్టు మొదటి వారం నాటికల్లా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యానికి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు కోటపల్లి, ధారూరు, పెద్దేముల్ మండలాల పరిధిలోకి వస్తుంది. పరిగి మండలంలోని లఖ్నాపూర్ ప్రాజెక్టుకు కొంత నీరు చేరింది. జూన్‌లో కురిసిన వర్షాలకు సుమారు రెండు అడుగుల వరకు నీరు చేరింది. దీనికింద 2 వేల ఎకరాల ఆయకట్టు భూములుండగా ప్రాజెక్టు సామర్థ్యం 20 అడుగులు ఉంది. నిరుడు జూలై రెండో వారం నాటికే పూర్తిస్థాయి సామర్థ్యం దాటి ప్రవహించింది.

యాలాల మండలం జుంటుపల్లి, మోమిన్‌పేట మండలం నందివాగు, వికారాబాద్ మండలం సర్పన్‌పల్లి, మర్పల్లి మండలం >>2



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డా.కిరణ్మయి

# నిర్లక్ష్యం వద్దు

### జ్వరాలపై ఇంటింటి సర్వే
### ప్రజల్లో పరిశుభ్రత, దోమల నివారణపై అవగాహన పెంచాలి

### సీజనల్ వ్యాధుల నిర్మూలనపై అదనపు కలెక్టర్ డా.కిరణ్మయి దిశానిర్దేశం

**రంగారెడ్డి అర్బన్, జులై 15, ప్రభాతవార్త:** జిల్లాలో అమలవుతున్న వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమాలను లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ డా.కిరణ్మయి సూచించారు. బుధవారం కొంగర కలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ఆమె సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న తల్లి, శిశు ఆరోగ్య సేవలు, జాతీయ టీకాల కార్యక్రమం, క్షయవ్యాధి నియంత్రణ చర్యలు, మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, నేషనల్ డీవార్మింగ్ డే కార్యక్రమం తదితర అంశాల పురోగతిని జిల్లా అధికారులతో సమీక్షించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, గ్రామాలు, కాలనీల్లో ఇంటింటి సర్వేలు నిర్వహించాలని, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలని పేర్కొన్నారు. ప్రజల్లో పరిశుభ్రత, దోమల నివారణ, తాగునీటి పరిశుభ్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీజనల్ వ్యాధులను అరికట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తల్లి, శిశు సంక్షేమ సేవలు, టీకాల కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ సేవలు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమాలు లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని తెలిపారు. అలసత్వం ప్రదర్శించకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

## రైతుల భూములు లాక్కుంటే ఊరుకోం

**శంషాబాద్ జులై 15, ప్రభాతవార్త :** రైతుల భూములను లాక్కోవాలని చూస్తే ఉరుకునే ప్రసక్తే లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలో రైతుల భూములను లాక్కోవడానికి ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాన్ని నిరసిస్తూ రైతులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరై రైతుల నిరసనకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...అభివృద్ధి పేరుతో పేద రైతుల భూములను లాక్కోవాలని చూస్తే ఉరుకునే ప్రసక్తే లేదన్నారు. రైతుల భూములను వదలి అభివృద్ధి చేయాలని వారిని ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. అన్నదాతలను బెదిరిస్తే ప్రభుత్వానికి తగ్గిన గుణపాఠం చెబుతామన్నారు.

పెద్ద పెద్ద నాయకుల భూములు వదలి పేదల జోలికి రావడం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం రేవంత్ రెడ్డి పేదల భూములపైన పడ్డదని రాబోయేది మన ప్రభుత్వమేనని అందరూ ధైర్యంగా ఉండాలని బిఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో 118 డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, 119 డివిజన్ అధ్యక్షులు కోణమొల్ల శ్రీనివాస్, చెక్కల ఎల్లయ్య, 118, 119 డివిజన్ కోఆర్డియేటర్ బుచ్చి రెడ్డి, రాజేందర్, పరంధాములు, రాహుల్, జనార్ధన్, మల్లేష్ ముదిరాజ్, పరమేశ్వరి, చరణ్, అర్జున్, సాగర్, వెంకట్ రెడ్డి, హనుమంతు, శ్రీకాంత్, రాచమల్ల రమేష్, గౌస్, మురళి గౌడ్ పాల్గొన్నారు.

# పురుగుమందు తాగాడా? తాగించారా?

### రాజ్ కుమార్ ఆత్మహత్యపై విచారణ జరపాలి
### న్యాయ నిపుణుల డిమాండ్

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త :** చేవెళ్లలో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్ మృతి ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అతను పురుగుల మందు సేవించి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఇది నిజంగా ఆత్మహత్యేనా? లేక ఇతర



కారణాలేమైనా ఉన్నాయా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేయాలని న్యాయనిపుణులు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్‌స్టేటన్‌లో ఫోక్సో కేసు నిందితుడు రాజ్‌కుమార్ ఇటీ వల బెయిల్‌పై వచ్చిన తర్వాత కేసు పెట్టిన బాలిక కుటుంబ సభ్యులను బెదిరించాడని బాధితులు చెబుతున్నారు. వారిని వదిలి పెట్టనని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయినా స్థానిక పోలీసులు బాధితులకు రక్షణ కల్పించలేదనే విమర్శలు ఉన్నాయని, అందుకే స్థానిక సీఐ ఎస్ఐలపై పోలీసు ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలు చేపట్టారు. అయితే పోలీసుల నిర్లక్ష్యాకి ఆరు నిండు ప్రాణాలు బలయ్యాయి.

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపైనా కేసు నమోదు చేయాలి**

మరి పోలీసు అధికారుల తీరుపై కూడా కేసు నమోదు అవుతుందా లేదా తెలియాల్సి ఉంది. ఒక చిన్న నిరక్ష్యం ఆరుగురి హత్యకు కారణమైంది. ఈ కేసులో వాస్తవాలు వెలుగు చూడాలంటే అన్ని కోణాల్లో దర్యాప్తు జరగాలి దర్యాప్తు జరగాలంటే అందరిపై కేసు నమోదు చేసి విచారించాల్సిన అవసరం ఉందని న్యాయనిపుణులు అంటున్నారు. మరణానికి ముందు రాజ్‌కుమార్ ఒక వీడియోను రికార్డు చేసి కొందరికి పంపినట్లు సమాచారం. ఆ వీడియోలో తనపై ఒత్తిడి తెచ్చారని, కొన్ని ఆరోపణలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆ వీడియోలో చేసిన ఆరోపణలపై పోలీసులు కూడా విచారణ చేస్తున్నారు. మరోవైపు, రాజ్‌కుమార్ చేసిన ఆరోపణలను బాలిక కుటుంబ సభ్యులు పూర్తిగా ఖండించారు. తాము ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయలేదని, తమపై >>3




మై భారత్ పోర్టల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తదితరులు

# సామాజిక సేవకు రండి

### వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ‘మై భారత్’ పోర్టల్
### విద్యా సంస్థలు, యువజన సంఘాలకు అధికారుల పిలుపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 15, ప్రభాతవార్త :** వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ‘మై భారత్’ పోర్టల్ నమోదులో యువత చురుకుగా భాగస్వాములు కావాలని, దేశ నిర్మాణ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యాన్ని గరిష్టం చేసే లక్ష్యంతో ‘మై భారత్’ పోర్టల్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మైభారత్ పోర్టల్ కార్యక్రమాన్ని ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ 15నుంచి 29ఏళ్ల మధ్య వయస్సు గల అర్హులైన యువత అంతా మై భారత్ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సేవ, అనుభవ పూర్వక అభ్యాసం, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవకు భారత ప్రభుత్వం చేపట్టిన వివిధ యువజన కేంద్రీకృత కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలను ఈ వేదిక కల్పిస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ నమోదు కార్యక్రమంలో విద్యా సంస్థలు, ప్రభుత్వ శాఖలు, యువజన సంఘాలు, ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఇతర భాగస్వామ్య పక్షాలు చురుగ్గా పాల్గొని అర్హులైన యువత గరిష్టసంఖ్యలో నమోదు చేసుకునేలా చూడాలని ఆయన కోరారు. నమోదు ప్రక్రియతో పాటు మై భారతన పోర్టల్ ద్వారా నమోదు అయిన యువతకు లభించే ప్రయోజనాలు, అవకాశాల గురించి వివరించారు. కళాశాలలు, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాలు, స్థానిక సంస్థలు ఇతర ప్రభుత్వ సంస్థలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి అక్కడికక్కడే నమోదు చేసుకునేలా శిబిరాల >>3

### షాపులకు దగ్గర దారి కోసం..
# రిజిస్ట్రార్ ఆఫీస్ గోడ కూల్చివేత
### వ్యాపారుల నిర్వాకంపై కేసు నమోదు చేసిన పోలీసులు

**మేడ్చల్, జులై 15, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తూ ప్రహరీ గోడను అక్రమంగా కూల్చివేసి గేటు ఏర్పాటు చేసిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ప్రభుత్వ కార్యాలయ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా చొరబడి నిబంధనలను ఉల్లంఘించిన ఈ ఘటనపై జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సమాచారం ప్రకారం, గతంలో మండల పరిషత్ (ప్రస్తుతం జిల్లా పరిషత్) ఆధీనంలో ఉన్న ఈ ప్రాంగణంలో ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కొనసాగుతోంది. కాగా కొంతమంది స్థానిక డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయం వెనుక భాగంలో తమ వ్యాపారాల కోసం షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. అయితే ప్రధాన రహదారి నుంచి చుట్టూ తిరిగి రావాల్సి వస్తుండటంతో, నేరుగా ప్రవేశించేందుకు అక్రమంగా కొత్త దారిని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు ప్రభుత్వ ప్రహరీ గోడను కూల్చివేసిన విషయాన్ని గత నెల 23న గుర్తించి అప్రమత్తమైన అధికారులు మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులకు సమాచారం ఇచ్చినా, అధికారుల హెచ్చరికలను పూర్తిగా >>3

**మేడ్చల్, జులై 15, ప్రభాతవార్త :** జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కోసం చేపడుతున్న ప్రజా ఉద్యమానికి తాను ముందుండి నాయకత్వం వహిస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బుధవారం మేడ్చల్ మండల పరిధి పూడూర్ శివారులో గల తన నివాసంలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా పోరాడుతున్న అఖిలపక్ష నాయకులు, జేఏసీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు ఆయనను కలిసి సమస్య తీవ్రతను వివరించి, పార్టీలకు అతీతంగా ఉద్యమానికి నాయకత్వం వహించి

# నేను కొట్లాట ప్రారంభిస్తే వెనక్కి తగ్గను

### జవహర్‌నగర్ డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహిస్తా
### ఎంపి ఈటల రాజేందర్

జవహర్‌నగర్ ప్రజలను కాపాడాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, “పార్టీలు, జెండాలు పక్కన పెట్టి ప్రజలంతా ఒక్కటై రావడం అభినందనీయం. మీ పోరాటానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. నేను కొట్లాట ప్రారంభిస్తే వెనక్కి తగ్గే వ్యక్తిని కాదు. మీలో ఒకడిగా ఈ ఉద్యమానికి నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నాను’ అని ప్రకటించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు చుట్టుపక్కల నివసించే ప్రజలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని పల్లెల నుంచి వచ్చి జీవనం సాగిస్తున్న నిరుపేదలు చెత్త, దుర్వాసన, కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిని కలిసినప్పుడు సమస్య పరిష్కరిస్తామని చెప్పారని, విద్యుత్ ఉత్పత్తి పేరుతో హామీలు >>2



మాట్లాడుతున్న ఈటల రాజేందర్

# సిద్ధాపూర్ ఉద్యమానికి తండాల అండ

**కొత్తూరు, జులై 15, ప్రభాతవార్త:** కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి మరో కీలక మద్దతు లభించింది. బుధవారం కొత్తూరు మండలంలోని వైఎం తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో ప్రత్యేక డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేసి, ఉద్యమాన్ని గ్రామాల స్థాయిలో మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ కమిటీకి మిట్టు నాయక్ అధ్యక్షుడిగా, రాంచందర్ నాయక్, రుప్ల నాయక్ ఉపాధ్యక్షులుగా, బిచ్య నాయక్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా ఎల్. గోపాల్ నాయక్, సిద్ధాపూర్ సర్పంచ్ బసు నాయక్, రెడ్యా నాయక్, బాబురాజ్ నాయక్, వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్, పి. రమేష్ నాయక్, ఉపసర్పంచ్ వి. రాందాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లను నియమించారు. కమిటీకి ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, మేకగూడ సర్పంచ్ రామావత్ రాజు నాయక్ సలహాదారులుగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ మాట్లాడుతూ, సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యంతో పాటు భూగర్భ జలాలు, పర్యావరణం, వ్యవసాయ భూములు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను విస్మరించి ఇలాంటి ప్రాజెక్టులను అమలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. జీవో నెం. 641ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పోరాటం ఏ రాజకీయ పార్టీకి పరిమితం కాదని, గ్రామాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదన పూర్తిగా రద్దయ్యే వరకు ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసి, అవసరమైతే ఆందోళనలను ఉధృతం చేస్తామని నూతన కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, తండా ప్రజలు పాల్గొని డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

**విద్యార్థుల ర్యాలీ**

సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజల ఉద్యమం రోజురోజుకు ఉధృతమవుతోంది. జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపుమేరకు బుధవారం గ్రామస్థులు, మహిళలు, యువత, ఇన్మల్ నర్వ పాఠశాల విద్యార్థులు పెద్దఎత్తున ఐక్యంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. గ్రామ వీధుల్లో భారీగా తరలివచ్చిన ప్రజలు జీవో నెం. 641 రద్దు చేయాలి, “డంపింగ్ యార్డ్ వద్దు – మా గ్రామాన్ని కాపాడండి అంటూ నినాదాలతో హోరెత్తించారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకున్న విద్యార్థులు, తమ గ్రామ భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ శాంతియుతంగా ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా >>2



డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ ఏర్పాటు సమావేశంలో తండా వాసులు



సర్పంచికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

## చెరువులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కుల్కచర్ల, జులై 15 ప్రభాతవార్త :** కొత్తచెరువు భూమిని కొంతమంది భూకబ్జాదారులు కబ్జా చేస్తున్నారని వారి నుండి చెరువు భూమిని కాపాడలని మత్స్యకార సంఘం సభ్యులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో సర్పంచ్ గడ్డం వెంకటయ్య కు గ్రామ మత్స్యకార సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చెరువుకు సంబంధించిన భూమిని కొలతలు చేసి గుర్తించి సరి హద్దులు వెయ్యాలని కొరారు. చెరువులో పోసిన మట్టిని వెంటనే లిఫ్ట్ చేయాని డిమాండ్ చేశారు.ఈ విషయ్ను ఇరిగేషన్ శాఖ అధికారులు గుర్తించడం లేదని రైతులకు అన్యాయం జరితే సహించేది లేదని ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతమొగులయ్య, మాజి సర్పంచ్ సత్యనారాయణ, బిజేవైఎం మండల అధ్యక్షులు ఎర్రం రమేష్, శ్రీనివాస్, చంద్రయ్య, రమేష్, వెంకటయ్య, హనుమంతు, మెగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**కుల్కచర్ల, జులై 15 ప్రభాతవార్త :** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాడమే తమ లక్ష్యమని సర్పంచ్ గడ్డం వెంకటయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం వెంకటయ్య మాట్లాడుతూ తాగునీరు, పారిశుధ్యం, వీధ దీపాలు నిరంతం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్దికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శాంత మొగులయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ,సినియర్ నాయకులు మురళికృష్ణ, జి.రమేష్ శ్రీనివాస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న వెంకట్ నారాయణ రెడ్డి

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట జులై 15 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని నాను తండాకు చెందిన జర్పుల లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న లే మామిడి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ గోగు వెంకట్ నారాయణ రెడ్డి బుధవారం మృతురాలు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. ఋతురాలి కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇస్తూ తక్షణ సహాయం క్రింద 20 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గోగు వెంకట్ నారాయణ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గొప్ప మనసుతో ఆర్థిక సహాయాన్ని అందించిన గూగుల్ నారాయణరెడ్డి చేసిన పనికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేమామిడి గ్రామ సర్పంచ్ సులోచన శ్రీను, మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్ ప్రమోద్ రెడ్డి,జగత్ రెడ్డి,భాస్కర్ నాయక్, అంజి నాయక్, పత్య నాయక్,నారం రెడ్డి, బద్రు నాయక్, బిల్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్

## అధికారులంతా సమన్వయంతో పని చేయాలి

**కేశపేట, జులై 15, ప్రభాతవార్త :** కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు లేకుండా, పకడ్బందీగా నిర్వహించాలని కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రామంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ) ఇంటింటికీ వెళ్లి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబిత నుండి తొలగించబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని సర్పంచ్ ఆనంద్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తాం

**కేశంపేట,జులై 15, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి నూతనంగా పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శికి గ్రామ సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్, గ్రామ బి ఆర్ఎస్ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్‌లు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యదర్శి కార్యాలయానికి విచ్చేసిన సర్పంచ్ ఆనంద్ కుమార్, ప్రేమ్ కుమార్ గౌడ్ ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత్ కుమార్, ప్రేమ్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ నూతన కార్యదర్శి ఆధ్వర్యంలో కొండారెడ్డిపల్లి గ్రామం మరిన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చడంలో పంచాయతీ సిబ్బందికి తమ వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యదర్శి మాట్లాడుతూ.. గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధుల సహకారంతో కొండారెడ్డిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నరేష్ వార్డు సభ్యులు వెంకట్రాంరెడ్డి, సుల్తాన్ పాషా, మాధవ్, దశరథ్, ఉదయ్ గౌడ్, మంగలి మహేష్, రవి గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 17న కుల అసమానతల నిర్మూలనపై చర్చ..

**కొత్తూరు, జులై 15, ప్రభాతవార్త:** కారంచేడు మృతవీరుల సంస్మరణ సందర్భంగా పుస్తకంపై చర్చ 17న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కార్యక్రమం సందర్భంగా బుధవారం కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో కరపత్రాలు ఆవిష్కరించారు. కారంచేడు దళిత మృతవీరుల సంస్మరణ సందర్భంగా జులై 17న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. కె. శ్రీనివాసులు రచించిన కులాధిపత్యం మరియు దక్షిణ భారతదేశంలో దళిత ఆస్తిత్వ రాజకీయాలు.. పుస్తకంపై చర్చా కార్యక్రమాన్ని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత ప్రొఫెసర్ కె. శ్రీనివాసులతో పాటు పలువురు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, మేధావులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఎర్ర మోహనకృష్ణ, ఎస్. లక్ష్మయ్య తదితర నాయకులు పాల్గొని ఆవిష్కరించారు.

## పూర్తిస్థాయి బ్యాంకు మేనేజర్‌ను నియమించాలి

**యాచారం, జులై15, ప్రభాతవార్త:** యాచారం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో గల ఎస్బిఐ బ్యాంక్‌లో మేనేజర్లు పూర్తిస్థాయిలో నియమించాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. బ్యాంకు మేనేజర్ బదిలీ అయ్యి సుమారు రెండు నెలలు గడుస్తున్న మాడుగుల బ్రాంచ్ నుంచి విచ్చేసిన ఇన్చార్జి మేనేజర్ సేవలు నిర్వహిస్తున్నారని వెంటనే పర్మనెంట్ బ్యాంకు మేనేజర్ లేక క్రాప్ లోన్లు, గోల్డ్ లోన్లు, మహిళా సంఘాల రుణాలు పూర్తిగా జాప్యం జరుగుతోందని అన్నారు.

# సహకార బ్యాంకు పదవులపై కాంగ్రెస్ దృష్టి

### పాలక మండళ్ల నియామకాలకు అభిప్రాయసేకరణ

**మేడ్చల్. జులై 15, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని జీఎన్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సహకార బ్యాంకుల పాలక మండళ్ల ఏర్పాటుకు అభ్యర్థుల ఎంపిక కొరకు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార బ్యాంకులకు చైర్మన్‌లు, డైరెక్టర్లను నామినేటెడ్ విధానంలో నియమిస్తూ పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సహకార బ్యాంకులకు పాలక మండళ్ల ఏర్పాటు ప్రక్రియపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా పాలక మండళ్లలో చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులను ఆశిస్తున్న అభ్యర్థుల పేర్లను, వారి అభిప్రాయాలను తీసుకున్నారు.

ఈ సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట్ల విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, జిల్లా ఓబీసీ ఛైర్మెన్ రవి ముదిరాజ్, ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యాక్షుడు వేముల మహేష్ గౌడ్, అలియాబాద్ మున్సిపల్ చైర్మెన్ శిరీష రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బీపీటీ రాజు, కిష్టాపూర్, మేడ్చల్, గుండ్లపోచంపల్లి డివిజన్‌ల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, చాపరాజు, సురేందర్ ముదిరాజ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్

# మాడ్గులలో 3.82 కోట్లతో అభివృద్ధి పనులు

### 19న ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థానలు, ప్రారంభోత్సవాలు

**మాడ్గుల, జులై 15, ప్రభాతవార్త :** మాడ్గుల మండలంలో ఈ నెల 19న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రూ.3.82 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు కొలుకులపల్లి గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే పర్యటన ప్రారంభం కానుంది. సాగర్ హైవే వద్ద హైమాస్ట్ లైట్లు, ఆమనగల్ సమితి మాజీ అధ్యక్షులు బట్టు రుక్మారెడ్డి మెమోరియల్ నిర్మించిన బస్ షెల్టర్ ప్రారంభోత్సవం, హెచ్ఎండీఏ నిధులతో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. అలాగే రాజీవ్‌నగర్ తండాలో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించి, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. 10.30 గంటలకు నర్సాయిపల్లి పంచాయతీలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం రూ.30 లక్షల హెచ్ఎండీఏ సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. 11.30 గంటలకు మాడ్గుల గ్రామంలో రూ.31 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన విజయ డెయిరీ బీఎంసీ నూతన యూనిట్‌ను ప్రారంభించనున్నారు. అదే కార్యక్రమంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు ప్రాథమిక పాఠశాలలో రూ.9.50 లక్షల వ్యయంతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించనున్నారు. అప్పారెడ్డిపల్లి, ఆర్కపల్లి, పలుగు తండా గ్రామపంచాయతీల్లో రూ.30 లక్షల చొప్పున హెచ్ఎండీఏ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అనంతరం కాశగూడెం గ్రామపంచాయతీలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, రూ.50 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. చంద్రాయిన్ పల్లి గ్రామపంచాయతీలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పర్యటనను ముగించనున్నారు.

**పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలి**

ఈ పర్యటనలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, హైమాస్ట్ లైట్లు, బస్ షెల్టర్లు, గ్రంథాలయ భవనం, విజయ డెయిరీ బీఎంసీ యూనిట్, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు వంటి పలు కార్యక్రమాలు చోటు చేసుకోనున్నాయని బట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మాడ్గుల మండలంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని బట్టు కిషన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# బోనాల జాతరలో కుమ్మర్ల ఐక్యతను చాటుదాం

**మాడ్గుల, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణ ఆత్మీయత, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను కుమ్మరుల ఐక్యతకు ప్రతీకగా ఘనంగా నిర్వహించాలని మాడ్గుల మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు ఎగిరిశెట్టి శివర్ధన్ ప్రజాపతి పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించనున్న కనకాల కట్ట మైసమ్మ కుమ్మర్ల బోనాల జాతరను ప్రతి కుమ్మర కుటుంబం తమ సొంత పండుగగా భావించి పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బుధవారం మాడ్గుల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మండల కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జాతర బ్రోచర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల కుమ్మర సంఘ నాయకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొని జాతర ఏర్పాట్లపై చర్చించారు. మహిళలు పెద్దఎత్తున బోనాలు సమర్పించి జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని పిలుపునిచ్చారు. బోనాల జాతరకు మాడ్గుల మండలం నుంచి భారీ సంఖ్యలో భక్తులను తరలించేందుకు గ్రామాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ జాతరను కేవలం ఆధ్యాత్మిక వేడుకగా కాకుండా కుమ్మరుల సంస్కృతి, సంప్రదాయం, ఐక్యతను చాటిచెప్పే మహోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం జాతర బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కుమ్మర సంఘానికి నిరంతరం సహకారం అందిస్తున్న అందుగుల మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మి మ్రరాజు ప్రజా పతి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ కోరుకోరు తిరుపతయ్య, ప్రజాపతిలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం రాష్ట్రనాయకులు సిర్సవాడ చంద్రశేఖర్‌ప్రజాపతి,సిర్సవాడ వెంకటష్‌ప్రజాపతి, కోరుకోరు అశోక్‌ప్రజాపతి, దామర్ల అశోక్ ప్రజాపతి, కోరుకొరు సతీష ప్రజాపతి, ఆనంద్ ప్రజాపతితో పాటు బ్రాహ్మణపల్లి గ్రామ ప్రతినిధులు, వివిధ గ్రామాల కుమ్మర సంఘ నాయకులు పాల్గొన్నారు.



బోనాల జాతర బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

**పెద్దేముల్, జులై 15, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. అనారోగ్య పరిస్థితుల కారణంగా ఆసుపత్రి పాలైన లక్ష్మమ్మ కుటుంబానికి రూ.60 వేల సిఎం సహయనిధి ఆర్థిక సహాయం చెక్కును శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అందించారు. తలకు గాయమై వికారాబాద్‌లోని ఈషా ఆసుపత్రిలో దీర్ఘకాలిక చికిత్స పొందిన లక్ష్మమ్మ అభ్యర్థన మేరకు సిఎం సహయనిధి ఆర్థిక సహాయం కోసం మహేందర్‌రెడ్డి సిపార్సు చేశారు. ఈ నేపథ్యంలో రూ. 60 వేల ఆర్థిక సహాయం చెక్కును మహేందర్‌రెడ్డి ఆమే కుమారుడు అశో క్‌కు అందించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లడుతూ సిఎం సహాయనిధి పేద, నిరుపేద కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్సలు, ఇతర క్లిష్ట పరిస్థితుల్లో ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సిఎం సహయనిధి అందేలా కృషిచేస్తామని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, లబ్ధిదారులు త్వరగా కోలుకొని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.



చెక్కు అందజేస్తున్న పట్నం మహేందర్‌రెడ్డి

# రెండు టిప్పర్లు ఢీ

### తీవ్రంగా గాయపడిన డ్రైవర్ మృతి

**శంషాబాద్ జులై 15, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఒడిశాకు చెందిన టిప్పర్ లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ నరేందర్ రెడ్డి వివరాల ప్రకారం... ఒడిశా రాష్ట్రానికి చెందిన ఖీరా సింధు పరాభోయ్ (44), గత మూడు సంవత్సరాలుగా కుటుం బంతో కలిసి శంషాబాద్ సమీపం లోని కొత్వాల్‌గూడలో నివాస ముంటూ టిప్పర్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఖీరా సింధు పరాభోయి టిప్పర్ లారీ (టిఎస్07యుఎం3259) నడుపుతూ శంషాబాద్ నుండి షాబాద్ వైపు వెళ్తుండగా, ఆయనకు ముందు మరో టిప్పర్ లారీ (ఎపి 39టిటి 5444)ని రాజలింగం నడుపు తున్నాడు. మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో నర్కూడ గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ సమీపంలో ముందు వెళ్తున్న వాహనం వేగం తగ్గించడంతో వెనుక వస్తున్న ఖీరా సింధు పరాభోయి తన వాహ నాన్ని అదుపు చేయలేక ముందున్న టిప్పర్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో టిప్పర్ లారీ ముందు భాగం పూర్తిగా ధ్వంసమై, ఖీరా సింధు పరాభోయికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన కుడి కాలు పూర్తిగా నుజ్జునుజ్జు కాగా, ఎడమ కాలికి కూడా తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



## రైతు సదస్సును విజయవంతం చేయండి

**దౌల్తాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులు, పంటల భీమా, రైతు భరోసా నిధుల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 24న కొడంగల్‌లో రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహాజన రైతుసంఘం అధ్యక్షులు కూర వెంకటయ్య ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా సాగే ఈ సదస్సులో యాసంగి భరోసా నిధుల పంపిణీ తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.



నారపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న డిసిసి అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్

## కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ ఫలాలు

**ఘట్‌కేసర్ రూరల్, జులై 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతాయని డీసీసీ అధ్యక్షుడు టి. వజ్రేశ్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో బుధవారం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. తమ ప్రభుత్వ హయంలో పేదలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతులకు రైతు భరోసా, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. పార్టీ పతాకాన్ని ఏగురవేశారు. పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాలడుగు అమరేందర్ రెడ్డి, ఈ. కృష్ణారెడ్డి, బి. నర్సింహ రెడ్డి, మెట్టు గణేశ్ యాదవ్, బోజిరెడ్డి, పసులాది నర్సింగ్‌రావు, దేశం అంజన్ గౌడ్, కె. వినోద్ కుమార్, ఏర్ర రాజు, కాంగ్రెస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఏర్ర మాధవి, మోటుపల్లి వెంకటేశ్, గౌతమి, తులసి తదితరులు పాల్గొన్నారు.



సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు

## సర్‌పై అవగాహన కల్పించాలి

**ఘట్‌కేసర్ రూరల్, జులై 15, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియను మరింత పటిష్టంగా పారదర్శకంగా ప్రజలకు చేరువ చేసే విధంగా స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమని తాహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. పోచారం డివిజన్ చౌదరిగూడ వెంకటాద్రీ టౌన్‌షిప్ ఫేస్ 1,2,3తో పాటు స్వర్ణగిరి, విజయపురి తదితర కాలనీల్లో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినిలు సర్ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలతో కలిసి ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో...**

పోచారం డివిజన్ అన్నోజిగూడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సర్ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పర్యవేక్షించారు. యూత్ అధ్యక్షుడు కొమ్ము ప్రశాంత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం రాజీవ్ గృహకల్ప కాలనీలో ఇంటింటికీ తిరిగి సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కోల్పోకుండా చూసే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. సర్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్, బి. హరిప్రసాద్‌రావు, అబ్బవతి నర్సింహ, ఎన్. జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, చక్రపాణి, అర్జున్ యాదవ్, దుర్గయ్య, మధు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేను కొట్లాట ప్రారంభిస్తే వెనక్కి తగ్గను

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారని గుర్తు చేశారు. గత వారం మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి ఒప్పందంలో ఉన్న అన్ని అంశాలను అమలు చేయాలని సూచించినప్పటికీ అవి అమలు కాలేదని, అందుకే డంపింగ్ యార్డు పరిసరాలు విషవలయంగా మారాయని విమర్శించారు. ప్రస్తుతం ఆ ప్రాంతం మూసీ నది కంటే అధ్వాన్న పరిస్థితికి చేరుకుందని అన్నారు. ప్రజల సమస్యలను వినేందుకు పాలకులకు సమయం లేదని ఈటల రాజేందర్ విమర్శించారు. జేఏసీ నాయకులు ఉద్యమ పిలుపునివ్వగానే వారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, సమస్యలకు అరెస్టులు పరిష్కారం కాదని పేర్కొన్నారు. తనపై ఇప్పటికే 200 కేసులు ఉన్నాయని, ఉద్యమాలు, కేసులు, జైలు జీవితం తనకు కొత్త కాదని అన్నారు. ఎక్కడా హింసకు తావు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రజాశక్తి ముందు ఎవ్వరూ పెద్దవారు కాదు. ధర్మం, న్యాయం కోసం చివరి వరకు పోరాడుతాను. పదవులు వస్తాయి, పోతాయి... కానీ ప్రజల కోసం చేసే పని శాశ్వతంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో డంపింగ్ యార్డును తొలగిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేసిన ఈటల, ఇప్పుడు పరిష్కారం చేసే అధికారంలో ఉన్నందున ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాన్ని పార్లమెంటులో కూడా లేవనెత్తుతానని తెలిపారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డును అక్కడి నుంచి పూర్తిగా తొలగించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ప్రజల వెంటే ఉంటానని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు.

## యాసంగికి ఎట్లా?

(మొదటి పేజీ తరువాయి)

కొంశెట్టిపల్లి ప్రాజెక్టు, తాండూరు మండలం అల్లాపూర్, జిన్గుర్తి ప్రాజెక్టులు కూడా వెలవెలబోతున్నాయి. జిల్లా అంతటా కలిపి ప్రాజెక్టులు, చెరువులు, కుంటల కింద యాసంగిలో 50 వేల ఎకరాల వరకు పండిస్తారు. బోర్లు కూడా అడుగంటడం వల్ల యాసంగి పంటలపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో మంచి వర్షాలు కురిస్తేనే యాసంగి ఆశలు చిగురిస్తాయి.

## సిద్ధాపూర్ ఉద్యమానికి తండాల అండ

(మొదటి పేజీ తరువాయి)

జేఏసీ నాయకులు మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం నుంచి వచ్చే ఘన వ్యర్థాలను సిద్ధాపూర్ ప్రాంతంలో డంపింగ్ చేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదంతో పాటు గాలి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులు, వృద్ధులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత గ్రామాలను చెత్తకుప్పలుగా మార్చే ప్రయత్నాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోరని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం కలెక్టరేట్‌కు భారీగా తరలివెళ్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు జేఏసీ ప్రకటించింది. సిద్ధాపూర్ ప్రజల న్యాయమైన డిమాండ్‌కు ప్రతి గ్రామస్థుడు మద్దతుగా నిలిచి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చింది. ప్రభుత్వం వెంటనే జీవో నెం. 641ను రద్దు చేసి, డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని జేఏసీ డిమాండ్ చేసింది. ప్రజల విజ్ఞప్తిని పట్టించుకోకపోతే కలెక్టరేట్ ముట్టడి, రాస్తారోకోలు, నిరవధిక ఆందోళనలు చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించింది.ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, రైతులు, జేఏసీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా తమ ఐక్యస్వరాన్ని వినిపించారు.



హెల్మెట్‌లు పంపిణీ చేస్తున్న మహేందర్ రెడ్డి

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

**తాండూరు, 15 జులై, ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల మీద ప్రతీ ఒక్కరికీ అవగాహన పెంచుదామని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తాండూరు మండలం జినుగుర్తి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు శ్రీనివాస్ మెమోరియల్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ స్మారకార్థం హెల్మెట్‌లను పంపిణీ చేశారు. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసం కోసం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ రాణిస్తే యువతకు గుర్తింపు వస్తుందని వెల్లడించారు. దివంగత తమ సోదరుడు పట్నం రాజేందర్ రెడ్డి పేరు పైన ప్రతి ఏటా యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. తాండూర్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రజలు అవకాశం కల్పించారని, అభివృద్ధికి తపించానని, ఎంతో అభివృద్ధి చేశామని ఆయన వివరించారు. టీపీసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తమరావు, సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్, మాజీ ఎంపీపీ రామలింగారెడ్డి, వడ్డెర సంఘం నేత బీ.రాములు, ఎమ్మార్పీఎస్ నాయకుడు నరసింహులు, సర్పంచులు శరణయ్య, పరుశురాం, మాజీ ఎంపీటీసీ శామప్ప, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి మ్మ, రత్నమ్మ లు, శేఖర్, వెంకట్ రెడ్డి శ్రీధర్ గౌడ్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్

# సర్‌పై ఎటువంటి అపోహ వద్దు

**శంషాబాద్ జులై 15, ప్రభాతవార్త :** శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ మరియు శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఐఆర్ డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాన్ని 3, 4, 6, 7 వార్డులలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని, అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా ఓటరు జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా, బూత్ లెవల్ అధికారులకు పూర్తిగా సహకరించాలని, ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్ ముదిరాజ్ వార్డు సభ్యులు చౌట రాజు, బూరుకుంటా నాగరాజు, విష్ణు వినోద్ బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు) మల్లీశ్వరి, రవళి, అమృత, శివలీల, నాయకులు తొంట అశోక్, లింగం నవీన్, గుడెపు లక్ష్మణరావు హిరేకర్ శివాజీ, నిరటి కృష్ణ కుంచ రక్షిత్, నీరటి అశోక్, పాండు యాదవ్, జగదీష్, శ్రీనాథ్ యాదవ్ , వినోద్, నాని తదితరులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపిస్ట్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**వికారాబాద్,ప్రభాతవార్త :** జిల్లాలోని (05) దౌల్తాబాద్, మర్పల్లి, చౌడాపూర్, కోట్ పల్లి మరియు వికారాబాద్ మండలాల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు భవిత సెంటర్లలో ఫిజియోథెరపీ చేయుటకు అవసరమైన ఫిజియోథెరపిస్ట్‌ల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు జిల్లా విద్యాధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని బుధవారం తెలిపారు. అర్హులైన బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ తో పాటు పారా మెడికల్ అసోసియేషన్లో రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు.

## పురుగు మందు తాగాడా?..తాగించారా?

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఆత్మహత్యకు ముందు అతను సానుభూతి పొందాలని ప్రయత్నం చేశాడని అంటున్నారు. నిజంగా అలాంటి ఘటన జరిగి ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉండేదని వారు అంటున్నారు. రాజ్‌కుమార్ మృతి ఆత్మహత్యా? లేక ఎవరైనా బలవంతంగా పురుగుల మందు తాగించారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పోస్టుమార్టం నివేదిక, ఫోరెన్సిక్ ఆధారాలు, వీడియోలు, సాక్షుల వాంగ్మూలాలు తదితర అంశాలను పరిశీలించి అన్ని కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీయగా, దర్యాప్తు పూర్తయిన తర్వాతే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఆత్మహత్యాయత్నం సంబంధించిన 194 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ మాత్రమే పోలీసులు కొత్తూరు పోలీస్ స్టేషన్ లో నమోదు చేసినట్లు తెలుస్తుంది. ఆత్మహత్య పాల్పడ్డ రాజ్ కుమార్ ఆరోపించినట్లుగా తన చావుకు నలుగురు కారణమని చెప్పడం తదితర అంశాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతారా లేదా తెలియాల్సి ఉంది. ఆత్మహత్యకు పాల్పడ్డ రాజ్ కుమార్ హత్యా కేసులో ప్రధాన నిందితుడు అయినప్పటికీ చట్టం ప్రకారం అతని మరణ వాంగ్మూలాన్ని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం చట్ట ప్రకారం ఉంటుందన్నది న్యాయ నిపుణుల అంచనా.

## సామాజిక సేవకు రండి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా నిర్వహించబడుతుందన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం సహకారంతో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖకు చెందిన మైభారత్ విభాగం సమన్వయం చేస్తుందన్నారు. అర్హులైన యువత అంతా మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకుని వికసిత్ భారత్ లక్ష్యసాధనలో చురుకుగా భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ప్రోత్సహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మై భారత్ డిప్యూటీ డైరక్టర్ సేనహల్ జ్ఞానేశ్వర్ బసుత్కర్, ఆఫీస్ అసిస్టెంట్ డి.శ్రీశైలం పాల్గొన్నారు.

## సర్.. 67.36 శాతం పూర్తి: ఆర్డీవో సరిత

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఆర్డీవో సరిత తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల వరకు నమోదైన వివరాల ప్రకారం షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,44,426 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,64,634 మంది (67.36 శాతం) ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటైజేషన్ పూర్తయ్యాయని వెల్లడించారు. ఇంకా 79,792 ఫారాలు (32.64 శాతం) డిజిటైజేషన్ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే మొత్తం 3,527 గినినీలు, 3,234 నో మ్యాపింగ్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు.మండలాల వారీగా డిజిటైజేషన్ శాతం ఇలా ఉంది. కొందుర్గు - 80.39 శాతంజిల్లేడ్ చౌదర్‌గూడెం - 79.43 శాతం, ఫరూఖ్‌నగర్ రూరల్ - 75.34 శాతం, కేశంపేట - 74.78 శాతంకొత్తూర్ - 69.67 శాతం, నందిగామ - 69.64 శాతం, షాద్‌నగర్ మున్సిపాలిటీ - 40.95 శాతం, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, సిబ్బందికి ఆర్డీవో సరిత ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.



సమగ్ర ఓటర్ సర్వే పత్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## మరింత వేగం పెంచాలి..

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 14 వార్డులతో పాటు బూత్ నెంబర్లు 227, 228, 231, 234లలో జరుగుతున్న సర్ ప్రక్రియను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్‌ల వద్ద ఓటర్లతో మాట్లాడి, ఎన్యూమరేషన్ ఫారాల నమోదు, వివరాల పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై ఆరా తీశారు. ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల సంఘం సూచించిన విధంగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అధికారులు, బీఎల్‌ఓలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ప్రజలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ ఛైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, కౌన్సిలర్లు దిలీప్, రిజ్వానా బేగం, ముబారక్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, నవీన్, గంగామోని సత్తయ్య, రవితేజ, సీతారాం, ప్రదీప్ ముదిరాజ్, బీఎల్‌ఓలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా వెల్‌జర్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ప్రక్రియలో సర్పంచ్ ఆర్. బాబు నాయక్ చురుకుగా పాల్గొంటూ ఓటర్లకు సహకారం అందిస్తున్నారు. వార్డుల వారీగా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను చైతన్యపరుస్తూ, ఎన్యూమరేషన్ ఫారాలు సక్రమంగా నింపేలా మార్గనిర్దేశం చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి అత్యంత విలువైన ఆయుధమని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. ఎలాంటి అపోహలకు గురికాకుండా ఎన్నికల సంఘం సూచించిన విధానాలను అనుసరిస్తూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్యూమరేషన్ ఫారాలు నింపే సమయంలో ఓటర్లకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ, అవసరమైన వివరాలను అందించి దరఖాస్తులను పూర్తిగా, సక్రమంగా సమర్పించేలా సహకరిస్తున్నారు. గ్రామంలోని ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు నమోదు అయ్యేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జీపీఓ విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాంగారి జంగయ్య, కేవీఎం, బీఎల్‌ఏ వట్టెల మహేష్ యాదవ్, అఖిల్ గౌడ్, బీఎల్‌ఓలు జాంగారి అనూష, కావాలి సుజాత, కావాలి శమంత, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

**షాబాద్, జులై 15, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలైన ఘటన షాబాద్ మండల కేంద్రంలో బుధవారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం నర్రెడ్లగూడ గ్రామానికి చెందిన ముక్కు మల్లమ్మ షాబాద్ మండల కేంద్రానికి వచ్చింది. ఈ నేపథ్యంలో జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంవద్ద డీసీఎం ఆమెను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మల్లమ్మకు తీవ్ర గాయాలు అయ్యాయి.

# సీఎంను టార్గెట్ చేయడం సరికాదు

### కొత్తూరు కాంగ్రెస్ అధ్యక్షుని వ్యాఖ్యలపై పార్టీలో దుమారం

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త :** సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట వ్యవహారం ఇప్పుడు కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి చుట్టూ తిరుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఐజేఏసీ జరిగిన సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట ఆందోళనలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసి మరి వేగంగా హెచ్చరికలు జారీ చేయడం కాంగ్రెస్ పార్టీ వర్గాలకు మింగుడు పడడం లేదు. శేఖర్ రెడ్డి వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చర్యలు తీసుకుంటుందని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. బాధ్యతగల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిలో ఉండి సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసి హెచ్చరికలు జారీ చేయడం సరికాదని ప్రతిపక్షాల ముందు కాంగ్రెస్ పార్టీ పరువు తీయడం సబబు కాదని అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు 2లక్షల మందితో ధర్నా చేస్తానని స్వయంగా ప్రకటించడం, బాగా చదువుకున్న ప్రభుత్వ సలహా దారులను నియమించుకోవాలని సూచనలు చేయడం, సిద్ధాపురం డంపింగ్ యార్డు ఏర్పాటు మొత్తానికి కాంగ్రెస్ ప్రభుత్వమే మొత్తం కారణం అనే విధంగా ప్రతిపక్షాల ముందే ప్రసంగాలు చేసి కాంగ్రెస్ పరువు తీయడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. మరి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు బాధ పడుతున్నామని, సిగ్గు చేటుగా ఉందని హీనంగా మాట్లాడిన విషయాలను షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బిజెపి తదితర పార్టీల ముందు శేఖర్ రెడ్డి కాంగ్రెస్ ఇజ్జత్ తీయడం సబబు కాదని అంటున్నారు. శృతి మించి మాట్లాడిన తీరు ఇపుడు కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పెట్టిందని అంటున్నారు. సొంత పార్టీలోనే శేఖర్ రెడ్డి విమర్శలు ఎదుర్కొంటున్నారు. తప్పు చేసింది అనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అయితే ఆ ప్రతిపక్షాలు ఆయ్యేది కాంగ్రెస్ ప్రభుత్వం అని కొందరు పార్టీలో అంటున్నారు. అదే ఆందోళనలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ప్రతిపక్ష బీఆర్ఎస్ 2018 నాటి నిర్ణయాన్ని తప్పుపట్టి కాంగ్రెస్ పార్టీకి బాసటగా మాట్లాడితే అదే పార్టీకి చెందిన శేఖర్ రెడ్డి విచిత్రంగా మాట్లాడటం, ఎమ్మెల్యేను పొగుడుతూ సీఎంను తిడుతూ మాట్లాడటం పార్టీకి ఎలాంటి సంకేతాలు వెళ్తాయి అని పార్టీ కార్యకర్తలు అంటున్నారు. శేఖర్ రెడ్డి వ్యవహారంతో ఆయనపై వేటు పడుతుందని అందరూ అనుకుంటున్నారు. పార్టీకి నష్టం, సీఎంకు అవమానం చేస్తే రేపు పార్టీలో విప్లవం వచ్చే అవకాశాలు ఉన్నాయని అనుకుంటున్నారు.

# ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పిస్తాం

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రతి వార్డులో మెరుగైన మౌలిక వసతులు కల్పించి సమగ్ర అభివృద్ధి సాధించడమే తన లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ 12వ వార్డులో రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఫరూక్‌నగర్ అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే షాద్‌నగర్ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు మంజూరు చేసి ప్రతి



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ ఛైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, కౌన్సిలర్ కళ్యాణ్‌కార్ దిలీప్ కుమార్, రిజ్వానా బేగం, ముబారక్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, నవీన్, గంగామోని సత్తయ్య, రవితేజ, సీతారాం, ప్రదీప్ ముదిరాజ్, బీఎల్‌ఓలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



బాల్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న వజ్రేష్ యాదవ్

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా బాల్‌రెడ్డి

**మేడ్చల్, జులై 15. ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడుగా మేడ్చల్ ఉమ్మడి మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి నియమితులయ్యారు. పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన బాల్‌రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ ప్రకటించి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. కాగా తనకు అప్పగించిన ఈ బాధ్యతను వమ్ము చేయకుండా నెరవేర్చి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతానని, పార్టీ అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా బాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సత్యనారాయణ, కిష్టాపూర్ పూడూర్ ఉ

## ఇందిరమ్మ ఇంటికి రూ.లక్ష విరాళం

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త :** పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో మొగిలిగిద్ద గ్రామంలో హోటల్ టేస్టీ రెస్టారెంట్ యాజమాన్యం మరోసారి ఆదర్శంగా నిలిచింది. తమ రెస్టారెంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు అండగా నిలుస్తూ మూడో ఇందిరమ్మ ఇంటికి రూ.1 లక్ష సొంత నిధులతో పైకప్పు (స్లాబ్) వేయించింది. మొగిలిగిద్ద గ్రామానికి చెందిన మున్నూరు శేఖర్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటి నిర్మాణం పూర్తి చేయలేని పరిస్థితిలో ఉండగా, హోటల్ టేస్టీ రెస్టారెంట్ యాజమాన్యం భరోసా కల్పించి నిర్మాణానికి చేయూతనిచ్చింది. తమ వద్ద పనిచేస్తున్న ముగ్గురు కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సహకరిస్తూ, ఇప్పటికే రెండు ఇళ్లకు సహాయం అందించగా, మూడో ఇంటికి రూ.1 లక్ష సొంత ఖర్చుతో స్లాబ్ వేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. పేద కుటుంబాలకు తమ వంతు సామాజిక బాధ్యతగా సహాయం అందిస్తున్న హోటల్ టేస్టీ రెస్టారెంట్ యాజమాన్యాన్ని, 5వ వార్డు సభ్యుడు ఠాకూర్ అమృత్ సాగర్, కోట్ల రవిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మొగిలిగిద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

**నందిగామ, జులై 15, ప్రభాతవార్త :** పల్లెలను పట్టణాలను తీసిపోని రీతిలో అన్ని మౌలిక వసతులతో నిర్మించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు, బుధవారం నందిగామ మండలం మొత్కులగూడ గ్రామంలో డిఎమ్ఎఫ్ టి నిధులు రూ.5.50 లక్షలు, అండర్ డ్రైనేజ్ రూ.5.50 లక్షలు, మొత్కులగూడ నుండి కేసారం వరకు రూ.1 కోటి 60 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఫరూక్నగర్ నుండి వయా ఈదులపల్లి వరకు రూ.5.60 కోట్లు ఎంఎంఆర్ గ్రాండ్స్ నుండి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పల్లెలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజాపాలన ప్రగతి పథంలో పయనించడం గర్వకారణం అన్నారు. అభివృద్ధి తన లక్ష్యమని ప్రగతి తమ అభిమతమని పారదర్శక పాలన అందించడమే పనిగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ చక్రధర్ గౌడ్,మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మొత్కుల సర్పంచ్ జట్ట లావణ్య రమేష్, సర్పంచులు కొమ్ము కృష్ణ, బుగ్గ సాలయ్య, మల్లేష్, గొర్లపల్లి అశోక్, మంకాల శ్రీశైలం, ఈదులపల్లి మాజీ సర్పంచ్ స్వామి, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి,డైరెక్టర్ నరసింహులు గౌడ్, మొత్కుల గూడ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జట్టరాజు, మాజీ సర్పంచ్ వాన రాసి ఎల్లమ్మ, నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ శంకరయ్య, నాయకులు పసుల బుచ్చయ్య, ధరూర్ సతీష్ పటేల్, ఆవుల మంద శివశంకర్,ఏఎంసీ డైరెక్టర్ నర్సింలు, హరీష్ , మహేందర్ ,కావలి కృష్ణ, అన్వర్ పాష, గుండాల వేణు, చంద్రశేఖర్ గౌడ్, గునుగుర్తి నవీన్ గౌడ్, సీతారాం, సత్యనారాయణ గౌడ్, రాఘవేందర్ గౌడ్, మాణిక్యం, ప్రభు, చిందం నర్సింలు, పిట్టల రాములు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తా

**మొయినాబాద్, జులై 15, ప్రభాతవార్త :** హిమాయత్ నగర్ గ్రామస్థులకు చెందిన 60 గజాల స్థలాలకు సంబంధించిన పేదలకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటానని.. పోరాటం చేస్తానని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. బుధవారం మందకృష్ణ మాదిగను నగరంలోని ఆయన నివాసంలో హిమాయత్ నగర్ గ్రామస్థులు కలిసి తమ పోరాటానికి అండగా నిలవాలని కోరారు. గత 19 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నామని ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన దృష్టికి హిమాయత్ నగర్ గ్రామస్థులు తీసుకువెళ్లారు. మీకు న్యాయం జరిగేంత వరకు తాను అండగా ఉంటానని త్వరలో మీ రిలే నిరాహార దీక్ష సభకు హాజరు కావడం జరుగుతుందని మందకృష్ణ మాదిగ వారికి హామీ ఇచ్చినట్లు హిమాయత్ నగర్ గ్రామస్థులు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో హిమాయత్ నగర్ ఆయా యువజన సంఘాల అధ్యక్షులు గ్రామస్థులు ఉన్నారు.



బంట్వారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అన్నదాతలను అవమానించడం సరైంది కాదు

**బంట్వారం,ప్రభాతవార్త :** రైతుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్‌లో రైతులు పొలాలపై రక్తం చల్లి పంటలు పండించుకోండి అని అవమానకరమైన మాటలు మాట్లాడడం సరైంది కాదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దుర్గంచెరువు మల్లేశం అన్నారు. బుధవారం బంట్వారం పోలీస్ స్టేషన్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ లో రైతుల పట్ల చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మగౌరావాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడకూడదని రైతులకు ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని, రైతు సంక్షేమానికి భంగం కలిగించే వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. రైతు గౌరవం కాపాడాలని, అన్నదాతను అవమానించడం తగదని, రైతు శ్రమకు గౌరవం ఇస్తేనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని అన్నారు. రైతుల పొలాల్లో బీఆర్ఎస్ నాయకులు కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, రైతుల రక్తాన్ని చిందిస్తేనే పంటలు పండుతాయని అవమానకర వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం వలన పంటలు ఎండిపోయే దశలో వర్షాలు లేక రైతన్నలు అవస్థలు పడుతున్న వేళ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని అన్నారు. వెంటనే రైతన్నలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు 2.7 ఎకరాల స్థలం సేకరిస్తాం

**కొడంగల్, జులై 15 ప్రభాతవార్త :** కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా లాహోటీ పార్కు నుంచి బాపల్లి రోడ్డు వరకు రోడ్డు విస్తరణ చేసేందుకు బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారీ గ్రామస్థుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 187 మందికి సంభందించి దుకాణాలు, నివాసాలు, స్థలాలు కోల్పోతున్నారని అన్నారు. వీరందరి వద్ద కలిపి దాదాపు 2.7 ఎకరాల స్థలం సేకరిస్తారని అన్నారు.శ్రీవారి ఆలయానికి ప్రధాన దారి ఇరుకుగా ఉండడంతో ఈ విస్తరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.దీంతో రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వారు మాట్లాడుతూ వ్యాపారాలు చేసుకునేందుకు ఎక్కడా స్దలాలు లేవని,కొందరు పూర్తిగా ఉన్న స్దలం కోల్పోతున్నామని తెలిపారు.వారికి తగినట్లు పరిమారం అందించాలని డిమాండ్ చేశారు.అనంతరం మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజలకు,వ్యాపారస్దులకు అందరికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు.ఎలాంటి సంఘటనలు జరుగకుండా సీఐ శ్రీధర్‌రెడ్డి,ఎస్సై సత్యనారాయణ అద్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంబాబు,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి,డీఈ సురేందర్,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌లో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

**కొడంగల్, జులై 15, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటు నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఎస్ఐఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 24లోపు ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటు నమోదు చేసుకోవాలని లేని పక్షంలో ఓటు హక్కును కోల్పోతారని అన్నారు.ప్రతి మండలంలో బీఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.బీఎల్ఏలు ఓటర్లకు అందుబాటులో ఉంటూ పత్రాల్లో ఓటరు వివరాలు పొందుపరిచి ఓటు నమోదు చేసుకునే విధంగా చూడాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్,మే నెల నుండి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుందని,ఎలీనీఓ ప్రభావం ఉందని చెప్పున్నా పాలమూరు,రంగారెడ్డి,కాళేశ్వరం ప్రాజెక్టులను బీఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో సందర్శించడం జరిగిందని రిజర్వాయర్లను మోటర్లు ఆన్ చేసి నింపాలని అనేకసార్లు చెప్పినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**శామీర్‌పేట, జూలై 15, ప్రభాతవార్త:** అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని మజీద్‌పూర్‌లో 10, 11 వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. బుధవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని (మజీద్‌పూర్‌లో) 10,11వార్డులలో మున్సిపల్ జనరల్ నిధుల నుంచి 9లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె కమిషనర్, కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన పారిశుద్య సౌకర్యాలు కల్పించటానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. పారిశుద్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు సరసం వనజఅశోక్‌రెడ్డి, సామల జశ్వంత్‌రెడ్డి, కమిషనర్ ఎన్.వెంకట్‌రెడ్డి, ఎఇఇ సనాషాహిన్, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై బెదిరింపులు మానుకోవాలి

**జవహర్‌నగర్, జులై 15,ప్రభాతవార్త :** కీసర సర్కిల్ పరిధిలోని జవహర్‌నగర్ జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డు బాధిత ప్రాంతాల ప్రజలపై జరుగుతున్న అన్ని రకాల బెదిరింపులను వెంటనే నిలిపి వేయాలని జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి డిమాండ్ చేశారు. జూలై 26న డంపింగ్ యార్డు సమస్యపై నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయడానికి బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి కోశాధికారి, ఐఎఫ్‌టీయూ నాయకుడు పి. శివబాబు, కోకన్వీనర్ వి. ప్రవీణ్ అధ్యక్షత వహించారు. జూలై 14న ఆర్డీవో, ఎమ్మార్వో, ఆర్ఐ సమక్షంలోనే రాంకీ డంపింగ్ యార్డు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ కార్మికనగర్ ప్రజలను బెదిరించడం తీవ్రంగా ఖండిస్తున్నామని షావలి తెలిపారు. డంపింగ్ యార్డుకు ఆనుకుని నివసిస్తున్న పేద ప్రజలను బలవంతంగా ఖాళీ చేయించే కుట్రలో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు.అర్ధరాత్రి సమయంలో దుర్వాసన వెదజల్లే చెత్త మురుగు నీటిని తరలించే పైపును ధ్వంసం చేసి, ఆ నీరు కార్మికనగర్ ఇళ్లలోకి, ప్రధాన రహదారిపైకి వెళ్లేలా చేయడం అమానుష చర్య అని విమర్శించారు. ఈ ఘటనతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారని పేర్కొన్నారు.డంపింగ్ యార్డు వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, జీవన హక్కులు దెబ్బతింటున్నాయని, దానిని శాశ్వతంగా తొలగించాలనే డిమాండ్‌తో ప్రజలు శాంతియుతంగా ఉద్యమిస్తున్న సమయంలో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటం తగదన్నారు. ప్రజలపై ఎలాంటి అనైతిక చర్యలు జరిగినా సహించబోమని హెచ్చరించారు.రాంకీ యాజమాన్యం విద్వేషపూరిత చర్యలు కొనసాగిస్తే ప్రజా ఆగ్రహం పెల్లుబుకుతుందని, అటువంటి పరిణామాలకు నైతిక బాధ్యత జీఎం శ్రీనివాస్‌దేనని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న సంబంధిత అధికారులతో పాటు రాంకీ జీఎం శ్రీనివాస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, ఉపసర్పంచ్ రావల్ కోల్ నర్సింహ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అనంత లక్ష్మి, మేక లలిత యాదవ్, బద్రగామి అంజినేయులు, టి. శంకర్, గడ్డం సదానందం, చంద్రన్న ప్రసాద్, జయ, పెర్క సునీత, మహ్మద్ మహాషామియా, మోయిన్, డి. స్వరూప, లక్ష్మిబాయి, జయసుధ, ఎండీ జావేద్, విజయ్, అల్లూరి సావిత్రి, జర్నలిస్ట్ కొన్నెవేణు తదితరులు పాల్గొన్నారు.

## షాపులకు దగ్గర దారి కోసం...

(మొదటి పేజీ తరువాయి)

బేఖాతరు చేస్తూ నిందితులు రాత్రికి రాత్రే అక్కడ అక్రమంగా గేటును ఏర్పాటు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనను ప్రభుత్వ ఆస్తిపై అక్రమ చొరబాటు, ప్రభుత్వ నిర్మాణాన్ని ధ్వంసం చేయడం, అనధికారిక నిర్మాణంగా పరిగణించిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వి. రేణుక మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టి, గుర్తుతెలియని వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 329(3), 324(4) రెడ్ విత్ 3(5) కింద క్రైమ్ నెం. 692/2026గా కేసు నమోదు చేశారు.

ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి అక్రమంగా గేటు ఏర్పాటు చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు వేగవంతం చేసినట్లు వెల్లడించారు.అక్రమ గేటు తొలగింపుకు చర్యలు

ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించిన గేటును వెంటనే తొలగించి, ప్రహరీ గోడను యథాస్థితికి తీసుకురావాలని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు సంబంధిత శాఖలను కోరారు. ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించే ప్రయత్నాలను ఏమాత్రం ఉపేక్షించబోమని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, అక్రమంగా ఆక్రమించడం, అనధికారిక నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని మేడ్చల్ పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## షాబాద్ ఘటన కనువిప్పు కావాలి

**షాబాద్, జులై 15, ప్రభాతవార్త :** షాబాద్‌లో ఇటీవల జరిగిన ఆరుగురి ప్రాణాలు ఉన్మాది చేతిలో హత్యకు గురైన ఘటన దేశ రాజధానితో పాటు విదేశాల్లో సైతం సంచలనం సృష్టించిందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు మానయ్యతో కలిసి హత్యకు గురైన మైనర్ బాలిక బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలై విచక్షణ కోల్పోయి ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా సెల్‌ఫోన్‌లలో బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ జూదం యువతను మరింత తప్పుదారి పట్టిస్తున్నాయని అన్నారు. డబ్బు వ్యామోహంతో కుటుంబాలను మరిచి సమాజానికి ప్రమాదకరంగా మారుతున్నారని పేర్కొన్నారు.జంతువులు సైతం చేయలేని ఘోరాలను మనుషులు చేస్తున్న పరిస్థితి అత్యంత బాధాకరమన్నారు. షాబాద్ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం ఉన్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సంతోషకరమని చెప్పారు. డ్రగ్స్ నియంత్రణతో పాటు విదేశీ బెట్టింగ్ యాప్‌లను వెంటనే నిషేధించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి ప్రధానమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందే విధంగా ప్రయత్నం చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కిరణ్, నాయకులు సీనియర్ నాయకుడు రాము, గ్రామస్తులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే బిఎంఆర్

**తాండూరు, జూలై 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాండూరు మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న చిలుకవాగు ప్రాజెక్టుకు అదనంగా రూ.30కోట్లు నిధులు మంజూరుకు ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపిన ప్రతిపాదన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జీఓను త్వరలో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మంజూరైన ఆరు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు టెండర్ ప్రక్రియను పూర్తిచేయాలని కోరారు.

పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాధనలకు ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపాధనలు పూర్తిచేస్తామని హామి ఇవ్వడంతో ఎమ్మెల్యే మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## దరఖాస్తులను గడువులోగా సమర్పించాలి

**మోమిన్‌పేట్, జులై 15. ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను సయర్థవంతంగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిణి స్వర్ణలత పేర్కొన్నారు. బుధవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలో పీఎస్ 70, మరియు మండల పరిధిలోని మొరంగపల్లి లో పీఎస్ 100, 101,పీఎస్ లలో నిర్వహిస్తుఉన్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఇంటింటి సర్వేను ఆమె పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా డిఆర్ఓ మాట్లాడుతు ఇట్టి సర్వేలో ప్రతిఒక్కరు తమతమ ఎన్యూమరేషన్ దరఖాస్తులను గడువులోపు సంభందిత బీఎల్ఓలకు సమర్పించాలని తెలిపారు. అలాగే ఓటర్లు సమర్పించిన ఫారాలను బీఎల్ఓలు తప్పులు లేకుండా సరిగ్గా చూసుకొని, ఏవైనా పొరపాట్లు ఉంటే రెండవ ఫారంలో వారి వివరాలు అడిగి పూరించాలని అధికారులకు సూచించారు. ఇట్టి బృహత్తర కార్యక్రమంలో స్థానిక నాయకులు, బూత్‌స్థాయి ఏజెంట్లు తప్పకుండా సహకరించాలని కోరారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు కలిగి ఉండేందుకు, మరియు రెండు ఫారాలు వచ్చినచో ఏదో ఒకటి మాత్రమే ఉంచుకొని రెండవదానిని జాబితాలో నుండి తొలగించుకోవాలని అన్నారు. అలాగే మరణించిన వారిని కూడా తొలగించుకోవాలని తెలిపారు.

## ఆటో డ్రైవర్ భరత్‌కు భజరంగ్‌దళ్ అండ



ఆటోడ్రైవర్ భరత్‌ను శాలువ కప్పి సన్మానిస్తున్న విహెచ్‌పి జాతీయ ప్రముఖ్ డాక్టర్ రవినూతల శశిధర్, కె.శ్రీకాంత్ తదితరులు

**గోషామహల్, జూలై 15ప్రభాతవార్త:**
భారతీయుడిగా తన ఆటోరిక్షాపై ఇక్కడ పుట్టిన వాళ్లంతా హిందువులే.. అనే స్టిక్కర్ పెట్టుకోవడాన్ని జీర్ణించుకోలేని ఓ వర్గం ఆటో డ్రైవర్ భరత్‌పై దాడి చేయడం పట్ల భజరంగ్‌దళ్, విశ్వహిందు పరిషత్ విభాగాల ప్రతినిధులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కోఠిలోని విశ్వహిందు పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ కొండా శ్రీకాంత్, విశ్వహిందు పరిషత్ భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి కళ్లెం రాజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఈనెల 13వ తేదిన అత్తాపూర్‌లో జరిగిన ఘటనలో హిందు డ్రైవర్ బాధితుడిగా మారాడని పేర్కొన్నారు. తన ఆటోరిక్షాపై ఇక్కడ పుట్టిన వాళ్లంతా హిందువులే, అనే స్టిక్కర్ పెట్టుకొవడం రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛలో భాగమని అన్నారు. ఇతర మతాలకు చెందిన వ్యక్తులు తమ మతపరమైన సందేశాలు ప్రదర్శిస్తున్నప్పటికి వాటిపై చర్యలు తీసుకోవడంలేదని అగ్రహం వ్యక్తం చేశారు. అత్తాపూర్ ఎస్ఐ శ్రీనివాస్ వ్యవహారశైలిలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధితుడిపైబెదిరించడం, కేసులు, పెడతామని హెచ్చరించడం సరికాదని విమర్శించారు. రాపిడో, జెప్టో వంటి సేవల్లో జరిగిన ఘటనలపై కూడాచర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జన్నార్‌ను కోరారు. ప్రస్తుతం అతనికి ధైర్యం చెప్పితమ ఆద్వర్యంలో తీసుకువచ్చినట్లు తెలిపారు. భజరంగ్, విహెచ్‌పి తరపున భాదితుడి కుటుంబానికిఅన్ని విధాలుగా ఉంటామని హామి ఇచ్చారు. చట్టపరమైన చర్యలు పూర్తయ్యే వరకు భాదితుడు భరత్‌కుపూర్తి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రచార ప్రముఖ డాక్టర్ రవినూతల శశిధర్, తెలంగాణ రాష్ట్ర సహ కన్వీనర్ ముఖేష్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి, భరత్ వంశీదీపక్ తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ జలమండలిలో గండిమైసమ్మకు బోనాలు



గండి మైసమ్మకు బోనం సమర్పించి పూజలు నిర్వహిస్తున్న ఉద్యోగులు

**చాంద్రాయణగుట్ట, జులై 15, ప్రభాతవార్త :** జలమండలి అలియాబాద్ రిజర్వాయర్ ఆవరణలోని శ్రీ గండి మైసమ్మ దేవాలయంలో బుధవారం అమ్మవారి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ డివిజన్-10 ఉద్యోగులు ఆషాఢ మాసం తొలి రోజున గండి మైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ప్రస్తుత, విశ్రాంత ఉద్యోగులు కలిసి ప్రతియేడు ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తుంది. ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఉద్యోగులు గ్యాదరి బాలసర్వేశ్వరరావు, పి.బాలమణి, గణేష్, పర్వతాలు, మహ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ మాసంలో ఉద్యోగ విరమణ చేయబోతున్న ఎస్‌పి పి.బాలమణిని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను ప్రశంసించారు. శేష జీవితం సుఖఃసంతోషాలతో, ఆయురారోగ్యాగలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

## అన్నదాన సత్రం ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ



ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అందుకుంటున్న సత్యనారాయణ

**చాంద్రాయణగుట్ట, జులై 15, ప్రభాతవార్త :** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున హిందూ మాల అన్నదాన సత్రం ఉపాధ్యక్షులుగా హైదరాబాద్ పాతబస్తీ సుల్తాన్‌షాహి నివాసి గడ్డం సత్యనారాయణ నియమితులైయ్యారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ మేరకు కమిటి అధ్యక్షులు బత్తుల కోటేశ్వరమ్మ, గౌరవాధ్యక్షులు పి.చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి వేల్పుల లక్ష్మీనారాయణల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న శ్రీశైల మల్లన్న భక్తులకు మెరుగైన సౌకర్యాల కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. 2016లో జరిగిన సత్ర నిర్మాణంలో తన కృషిని గుర్తించి ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించటం సంతోషంగా ఉందన్నారు. మల్లికార్జున స్వామి అనుగ్రహంతో పెద్దల విశ్వాసాన్ని నిలబెడతానని వెల్లడించారు. తనకు సహకరించిన ప్రేమ్‌కుమార్, నాగయ్య, ఆనంద్ కుమార్, శేఖర్, వెంకటయ్య, శివకుమార్, వంశీ, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకోండి



సర్ ధరఖాస్తు ఫారాన్ని అందిస్తున్న శాంతిదేవి

**బేగంబజార్, జూలై 15ప్రభాతవార్త:**
గడువులోగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ మహిళా నాయకురాలు శాంతి దేవి అన్నారు. దాల్‌మండి కాలనీలోప్రత్యేక సర్ టేబుళ్లను ఏర్పాటు చేసి, ఈఆర్‌వో, ఏఈఆర్‌వో, బిఎల్‌వోలకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు. సర్ డేటా ద్వారా ఓటర్ నమోదు సర్ ధరఖాస్తులను తప్పులు పోకుండానింపుతున్నట్లు బిఆర్ఎస్ నాయకురాలు శాంతి దేవి తెలిపారు. ఓటర్లకు ప్రభుత్వ నిర్దేశించిన గడువులోగాసర్ ప్రక్రియను పూర్తి చేసేందుకుగాను అధికారులకు సహకరిస్తామన్నారు.



**ఆగస్టు 29,30న జరిగే ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ లోగో ఆవిష్కరిస్తున్న ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్, శ్రీకృష్ణ కుమార్, ఠాకూర్, శ్రీప్రసాద్ షిండే**

## ఎస్ఐఆర్‌లో 2002 సమాచారం ఎందుకు?.. ఎమ్మెల్యే తలసాని ప్రశ్న



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

**సంజీవరెడ్డి నగర్, జూలై 15, ప్రభాతవార్త:**
ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో 2002 సంవత్సరం సమాచారాన్ని ఎందుకు అడుగుతున్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. బుధవారం సనత్‌నగర్‌లోని సుభాష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను ఆయన సందర్శించి కార్యక్రమం అమలు తీరును, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు ఎస్ఐఆర్‌లో కోరుతున్న వివరాలు గందరగోళంగా ఉన్నాయని, సరైన శిక్షణ లేని ఎన్యుమరేటర్లను నియమించడంతో ఫారాలు నింపడంలో సమస్యలు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన తలసాని, ఫారాలు నింపే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొరపాట్లు జరిగితే ఓటు జాబితా నుంచి పేరు తొలగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వానికి ఎస్ఐఆర్ కార్యక్రమంపై సరైన పట్టింపు లేదని విమర్శించారు. అవగాహన లేని సిబ్బందితో కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. తప్పిదాల వల్ల ఓట్లు తొలగిపోతే బాధ్యత ఎవరు వహిస్తారని నిలదీశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం ద్వారానే ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, పార్టీ నాయకులు సురేష్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రమేష్ గౌడ్, ఖలీల్, శేఖర్, జమీర్, పురుషోత్తం, సమీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# పేదల దేవుడు పిజెఆర్ : విజయారెడ్డి



చందానగర్‌లో పీజేఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి, ఎమ్మెల్యే గాంధీ, తదితరులు

**శేరిలింగంపల్లి, జూన్ 15 ప్రభాతవార్త**
పేద ప్రజలకు చిన్న కష్టం వస్తే చలించే పీజేఆర్ పేదల దేవుడుగా తన స్థానాన్ని ప్రజల గుండెల్లో సుస్థిరం చేసుకున్నారని పీజేఆర్ కుమార్తె, ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్‌లోని పీజేఆర్ స్టేడియం వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన మాజీ మంత్రి, సీఎల్‌పి లీడర్, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ పి.జనార్ధన్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యులు అరికెపూడి గాంధీ, యాదవ కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్, తాజా మాజీ కార్పొరేటర్లతో కలిసి పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి లాంచనంగా అవిష్కరించారు. ఈ సందర్భంగా విజయారెడ్డి మాట్లాడుతూ.. పేదలకోసం నిరంతరం తపిస్తూ, వారి సేవలోనే తరించిన పీజేఆర్ చిరస్మరణయులన్నారు. అతి పెద్ద నియోజకవర్గమైన ఖైరతాబాద్‌లో ఎమ్మెల్యే పనిచేసి ప్రజలసేవకై పరితపించిన మహోన్నతుడు పీజేఆర్‌యని ఆమె కొనియాడారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ మాట్లాడుతూ..పీజేఆర్ తన చివరి శ్వాస వరకు పేదల కోసమే పాటుపడ్డారన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి ఆసుపత్రిలో చేరటం, మృతిచెందటం రాష్ట్రంలోని నిరుపేదలను కలచివేసిందన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో పీజేఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం, ఒక ఫ్లైఓవరుకు పీజేఆర్ పేరు పెట్టడం పీజేఆర్‌కు నిజమైన నివాళిగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, దొడ్ల వెంకటేశ్ గౌడ్, శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్‌రావు, రఘునాథ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవీందర్, మోహన్‌గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, ఆశోక్ గౌడ్, వీరేశం గౌడ్, రఘునందన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మిర్యాల రాఘవరావు, ప్రీతం, కే. చంద్రశేఖర్‌రెడ్డి, ప్రీతం, బాలింగ్ గౌతంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారవేత్త కిడ్నాప్, దోపిడీ, బెదిరింపులు కేసులో ఐదుగురు ఆరెస్టు





మీడియా సమావేశంలో డిప్యూటీ కమీషనర్ శ్రీధర్

**అల్వాల్, జూలై 15 ప్రభాతవార్త:** వ్యాపార వేత్తను హనీ ట్రాప్‌లోకి లాగి నకిలీ పోలీసులు అవతారంలో కిడ్నాప్, దోపిడీ, బెదిరింపులకు పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. కేసుకు సంబంధించిన వివరాలను మీడియా సమావేశంలో మల్కాజిగిరి జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్ బుధవారం తెలిపారు. గత సంవత్సరం 14 నవంబరు 2025 రోజున మచ్చ బొల్లారం ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు వద్ద వ్యాపార వేత్త అయిన గర్లపాటి వెంకట దుర్గ నాగేశ్వర సిద్ధార్థ(40)ను పోలీసులుగా పేర్కొంటూ ఐదుగురు వ్యక్తులు అడ్డగించారు. విచారణ పేరుతో బాధితుడిని భయభ్రాంతులకు గురి చేశారు. నకిలీ పోలీసులుగా నటించిన వారిలో నాగరాజు రఘ వర్మ, సునీల అలియాస్ ఫౌజీ, రింకు అలియాస్ రిక్కి సందు, మోహిత్ అలియాస్ క్రిషాద్ రాజేష్ అలియాస్ సర్పంచ్ అలియాస్ జయ్‌వీర్ సింగ్‌లు ఉన్నట్లు పోలీసు విచారణలో తేలింది. ఐస్ ఫ్యాక్టరీ వద్ద నిందితులు బాధితుడిని స్కార్పియో వాహనంలో విచారణ పేరుతో తీసుకుని వెళ్ళడం జరిగింది. వాహనంలోకి ఎక్కించుకున్న నిందితులు అతడి ఒంటిపై ఉన్న 10 తులాలు బంగారు ఆభరణాలు, ల్యాప్‌టాప్, ఒన్ ప్లస్ మొబైల్ ఫోన్‌ను గుంజుకున్నారు. కుటుంబ సభ్యులను బెదిరించి 8లక్షలు రూపాయలు వసూలు చేశారు. అనంతరం సిద్ధార్థను ఒరిస్సా ఆంధ్రా సరిహద్దు అయిన బర్హంపూర్ అటవీ ప్రాంతంలో వదిలేశారు. కిడ్నాప్ డబ్బు విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు బాధితుడి హెచ్చరించారు. అంతకు ముందు సిద్ధార్థ వీసాకు సంబంధించిన పనులను తోటకూరి గోపి క్రిష్ణ అలియాస్ గోపి, చటారి మాధవి అలియాస్ మధు ద్వారా చేయించుకున్నట్లు పోలీసు విచారణలో తేలింది. ఇరువురు ప్రధాన నిందితుడైన నాగరాజు రఘ వర్మకు సిద్ధార్థ కదలికలను ఎప్పటికప్పుడు చేరవేసే వారు. ఇద్దరితో పాటుగా నాగరాజు రఘ వర్మను 23 జూన్ 2026 జగద్గిరి పోలీసులు అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. విచారణ కొనసాగింపులో బాగంగా మిగిలిన నిందితుల వేటను అల్వాల్ డిఐ వీరబాబు, ఎస్ఐ చంద్రశేఖర్ టీములు కొనసాగించారు. ఎ2గా ఉన్న సునీల్ అలియాస్ ఫౌజీ అలియాస్ సునీల్ కుమార్(38)ను చండీఘర్ కురుక్షేత్ర వద్ద, ఎ3 రింకు అలియాస్ రింకూ సందు(40) హెడ్ కానిస్టేబుల్ కురుక్షేత్ర హర్యాన, ఎ5 రాజేష్ అలియాస్ సర్పంచ్ అలియాస్ జయ్‌వీర్ సింగ్(40) హర్యాన జింద్ జిల్లా వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులు వద్ద నుంచి 3.5 తులాలు బంగారు ఆభరణాలు, 3.30 లక్షలు నగదు, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతరాష్ట్ర పోలీసులుతో కలిసి నిందితులను పట్టుకోవడంలో విశేషమైన కృషి చేసిన డిఐ వీర బాబు, ఎస్ చంద్రశేఖర్ బృందాన్ని డిసిపి శ్రీధర్ అభినందించారు.

### బస్తీ అభివృద్ధికి నిరంతరం కృషి : చాతిరి పార్థసారథి



శ్రీరాం నగర్ కమాన్ బస్తికమిటీ అవసరాలకు కుర్చీలను అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నేత చాతిరి పార్థసారథి

**చిక్కడపల్లి జులై 15 ( ప్రభాతవార్త ) :** శ్రీరాం నగర్ డివిజన్ పరిధిలోని కమాన్ బస్తీ సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం నూతనంగా ఏర్పడిన శ్రీరాం నగర్ కమాన్ బస్తీ కమిటీ సవ్యంగా నిర్వహించుకోవడానికి, బస్తీ అవసరాల నిమిత్తం మౌలిక వసతుల కల్పన కింద బుధవారం 20 ప్లాస్టిక్ కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు, స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి తమ పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులంతా సమిష్టిగా పనిచేస్తూ బస్తీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ అధ్యక్షుడు జి.సురేష్, సి .నరేష్, బి.రమేష్, ఎం.నాగార్జున తో పాటు సభ్యులు, పాల్గొన్నారు.

### క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న సురేందర్ రెడ్డి

**అల్వాల్, జూలై 15 ప్రభాతవార్త:** ఓల్డ్ అల్వాల్ ప్రభుత్వ బాలుర బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా స్థలాన్ని కేటాయించాలని తెలంగాణా ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి వినతి పత్రం అందించారు. బుధవారం పఠశాలలో సైన్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి క్రీడా స్థలం లేక విద్యార్థులు పడుతున్న సమస్యను వివరించారు. పాఠశాలకు దగ్గరలోనే దాతలు గతంలో దానం చేసిన భూమి ఖాళీగా ఉందన్నారు. సదరు భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటుగా క్రీడాస్థలంగా అభివృద్ధిపరచాలని ఆయన కోరారు.

## న్యాయవాదులకు ఉచిత వైద్య శిబిరం



వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న లాయర్లు

**హైదరాబాద్, జూలై 15,ప్రభాతవార్త:**
న్యాయవాదుల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని సికింద్రాబాద్ కోర్టు బార్ సోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి పలువురు ప్రముఖ వైద్యులు హాజరై సుమారు రెండు వందల మంది న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలోసాధారణ వైద్య పరీక్షలు, బి పి, షుగర్, బరువు తనిఖీ, కంటి, దంత పరీక్షలు, గుండె, ఆర్థో, న్యూరో సంబంధిత పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఒకటవ అదనపు చీఫ్ జడ్జి సిహెచ్ చంద్రకిషోర్ హాజరై మాట్లాడుతూ వృత్తిపరమైన ఒత్తిడి ఎక్కువసేపు కూర్చోవ డం వల్ల న్యాయవాదులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందుకే ఇలాంటి వైద్య శిబిరాలు చాలా అవసరం అని అన్నారు. సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ సుధాకర్ మాట్లాడుతూ న్యాయవాదుల ఆరోగ్యం సమాజానికి ఎంతో ముఖ్యం. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాబురావు, సంయుక్త కార్యదర్శి విక్రమ్ కుమార్, లైబ్రరీ సెక్రెటరీ పుష్పలత, కోశాధికారి డి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

### చేనేత కళలంటే ఎంతో ఇష్టం : రష్మీ ఠాకూర్

**జూబ్లీహిల్స్, జూలై 15, ప్రభాతవార్తః** చేనేత కళలంటే తనకు ఎంతో ఇష్టమని అంటున్నారు మిస్ ఆసియా ఇంటర్నేషనల్ రష్మీ ఠాకూర్. శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరుతో ఏర్పాటు చేసిన చేనేత ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మన కళలకు, ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందన్నారు. చేనేత కళలను ప్రపంచానికి మరింత చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బోనాలు, ఆషాఢమాసంతోపాటు పలు పండుగలు, శుభకార్యాల కోసం వన్‌స్టాప్‌గా ఈ ప్రదర్శన ఆకట్టుకుంటుందన్నారు. దాదాపు 80కిపైగా ప్రదర్శన కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ నెల 22 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్‌కుమార్ తెలిపారు.

## గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అత్తాపూర్ జూలై15,ప్రభాతవార్త :**
అభివృద్ధి పనుల్లో అధికారు లు నిర్లక్ష్యం వహించోద్దని నాణ్యత పనులను పూర్తి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నూతనంగా చేపడుతున్న పలు మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, మరియు పార్కుల సుందరీకరణ పనుల పురోగతిని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పట్ల సంతృప్తి వ్య క్తం చేశారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హెచ్ఎండిఏ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఆయన కఠినంగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. "నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌ను, ప్రతి కాలనీని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా ప్రథమ లక్ష్యమని ప్రజలకు మెరుగైన మరియు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసమే హెచ్ఎండిఏ ప్రత్యేక నిధులతో ఈ పనులకు శ్రీకారం చుట్టామని భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు మంజూ చేయిస్తామని పేర్కొన్నారు. కాలనీ వాసులు తమ దృష్టికి తెచ్చిన మరికొన్ని చిన్న తరహా సమ స్యలను సైతం వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆయ న సూచించారు. ఎమ్మెల్యే పర్యటనతో తమ కాలనీ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎండిఏ అధికారులు, డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, నాయ కులు సరికొండ వెంకటేష్ ,ప్రేమ్ ,హౌసింగ్ బోర్డ్ కాలనీ సంక్షేమ సంఘం (వెల్ఫేర్ అసోసియేషన్) సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దోమలపై డ్రోన్ యుద్ధం

**-గుర్రపు డెక్క తొలగింపు కోసం ఆధునిక యంత్రాలు...**

**అత్తాపూర్ జూలై15,ప్రభాతవార్త :**
మూసీ నదిలో మళ్లీ పెట్రేగిపోతున్న గుర్రపు డెక్క, రక్తాన్ని పీల్చే క్యూలెక్స్ న్యూసెన్స్ దోమలను నివారించడానికి జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోన్ అధికారులు డ్రోన్ యుద్ధం ప్రకటించారు. బుధవారం ఉదయం సీనియర్ ఎంటమాలజీ అధికారి గంగప్ప ఆధ్వర్యంలో డ్రోన్ ఆపరేషన్ జరిగింది. డ్రోన్ ద్వారా అత్తాపూర్ నుంచి బాపు ఘాటు వరకు ఉన్న మూసీ నది తీర ప్రాంతంలో మస్కిటో లార్వి సైడ్ ఆయిల్‌ను స్ప్రే చేశారు. గుర్రపు డెక్కన్ పూర్తిగా తొలగించి క్యూలెక్స్ దోమలను నివారించడానికి అవసరమైన ఆధునిక యంత్ర సామాగ్రిని సమకూర్చుకుంటున్నట్లు సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప వెల్లడించారు. ఫ్లోటేడ్ ట్రాష్ కలెక్టర్, హిటాచి యంత్రాలను కొనుగోలు చేయడానికి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. గుర్రపు డెక్క చాటున పెరిగేటూ క్యూలెక్స్ దోమలు రక్తాన్ని పీల్చి న్యూసెన్స్ సృష్టిస్తాయి తప్ప రోగాల వ్యాప్తిని కలుగ చేయదని సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప స్పష్టం చేశారు.

## ఇంకుడు గుంత...ఇక లేదు చింత

**చాంద్రాయణగుట్ట, జులై 15, ప్రభాతవార్త :** జలమండలి జంగమ్మెట్ సర్కిల్ జంగమ్మెట్ వార్డు పరిధిలో గల డ్రైబోరింగ్‌ల చుట్టూ గత కొన్ని రోజులుగా ఇంకుడు గుంతల (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) నిర్మాణం జరుగుతోంది. సంబంధిత కాంట్రాక్టర్ మొరంబావి శివగంగానగర్ బస్తీలో వట్టిపోయిన (డ్రైబోరింగ్) బోరింగ్ చుట్టూ ఇంకుడు గుంత కోసం పెద్ద గోయిని తీశారు. ఆ తరువాత కొన్ని కారణాలతో దానిని పట్టించుకోవటం మానేశాడు. కూడలిలో ఉన్న ఇంకుడు గుంతను ఆనుకొని వెళుతున్న డ్రైనేజీ పైపులైన్ నుండి లీకేజీ ఏర్పడి మురుగు నీరు అందులోకి చేరుతుంది. స్థానికులు చెత్తాచెదారం, పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్లను వేస్తున్నారు. దీంతో ఇంకుడు గుంత మురికి గుంతగా మారింది. దోమలు, ఈగలతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి లోనైతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 13న 'డ్రైబోరింగ్‌ల చుట్టూ ఇంకుడు గుంతలు' అన్న శీర్షికన ప్రచురితమైన 'వార్త' కథనంతో ఉన్నతాధికారులు స్పందించి డ్రైబోరింగ్ చుట్టూ ఇంకుడు గుంత కోసం తీసిన గోయిని పూడ్చేశారు. అసలు విషయం తెలుసుకున్న బస్తీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## అర్హులంతా సర్‌లో తమ పేర్లను నమోదు చేయించుకోవాలి : అలీ మస్కతి

**చార్మినార్, జూలై 15 ప్రభాతవార్త :**
అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ సర్‌లో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ సభ్యత్వం ఇంఛార్జి అలీ మస్కతి అన్నారు. నింపిన ఎన్యూమరేషన్ గణన ఫారంను ఆయన బుధవారం బిఎల్‌ఓలు రుక్మిణి, భాగ్యలక్ష్మిలకు అందజేశారు. ఈ సందర్భంగా అలీ మస్కతి మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమైందని, అర్హులంతా సర్‌లో తప్పకుండ తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. అర్హులైన ఓటర్లు బిఎల్‌ఓలు ఇచ్చిన ఎన్యూమరేషన్ గణన ఫారంలో వివరాలు నింపి సకాలంలో అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అలీ మస్కతి సోదరులు, కుటుంబ సభ్యులు, బిఎల్‌ఓలు రుక్మిణి, భాగ్యలక్ష్మీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

**సికింద్రాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం లోని వివిధ వార్డుల్లో ఎస్ఐఆర్ కార్యక్రమం కొనసాగుతోంది. వివిధ బస్తీల్లో నాయకులు బీ. ఎల్వో లు ఓటర్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తున్నారు. న్యూ బోయినపల్లి చిన్న తోకట్ట, నక్కల బస్తీలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ బుధవారం ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ ఐఆర్ ప్రక్రియ గడువు వచ్చేనెల 3వరకు ప్రభుత్వం పెంచడం శుభ పరిణామమని అన్నారు. శర వేగంగా పూర్తి స్థాయిలో ఎస్ఐఆర్ పూర్తి చేయాలనీ అధికారులను కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ గందర గోళంగా ఉందని ఓటర్లకు అర్థం కావడం లేదని బీఎల్వో లు ఓటర్లకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ముఖేష్, లక్ష్మణ్, కొండల్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 19న దారుల్‌షిఫాలో మేరు బోనాల జాతర ఉత్సవాలు



శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మేరు సంఘం నాయకులు

**చార్మినార్, జూలై 15 ప్రభాతవార్త :** మేరు సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం రోజున దారుషిఫా మేరు భవనంలో మేరు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. మేరు బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ బుధవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీ హరిలను కలిసి మేరు సంఘం రాష్ట్ర నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరిని సంఘం నాయకులు కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేరు సంఘం నాయకులు దీకొండ నర్సింగరావు, కీర్తి రాజ్ గోపాల్, కిష్టారెడ్డి పేట వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో వేధింపులు, బెదిరింపులు

**జూబ్లీహిల్స్, జూలై 15, ప్రభాతవార్తః**
ఫిల్మ్‌నగర్‌కు చెందిన ఓ యువతిని ప్రేమించాలంటూ బెదిరించి, వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్‌లో నివసించే ఒక యువతిని బోరబండకు చెందిన ఫిరోజ్ ఖాన్ ప్రేమించాలని వేధింపులకు గురిచేస్తున్నాడు. యువతికి సంబంధించిన విద్యా ధ్రువపత్రాలను తీసుకొని ఆమెపై ఒత్తిడి తీసుకొస్తున్నాడు. వివిధ ఫోన్ నంబర్ల నుంచి ఫోన్ చేస్తూ చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడటంతో యువతి ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మరో సంఘటనలో..**
పెళ్లి చేస్తానని మోసం చేసి రెండు సార్లు గర్భస్రావాలకు పాల్పడిన యువకుడిపై ఒక వివాహిత ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌లో నివసించే ఒక వివాహిత(28)కు ఇద్దరు పిల్లలున్నారు. ఫిల్మ్‌నగర్‌లో నివసించే రంజన్ కుమార్ ఆమెకు పిల్లలున్నారని తెలిసినా పెళ్లి చేసుకుంటానని నమ్మించి దగ్గరయ్యాడు. ఆమెతో శారీరక సంబంధం కొనసాగించాడు. బాధితురాలు రెండు సార్లు గర్భం దాల్చగా, నిందితుడు గర్భస్రావ మాత్రలు ఇచ్చి గర్భాన్ని తొలగించాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోవడానికి నిరాకరించడంతో పాటు ఆమె ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశాడు. దీనికితోడు మరో యువతితో అతని వివాహం నిశ్చయమైన విషయం బాధిత మహిళకు తెలియడంతో ఆమె ఫిల్మ్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్లు 69, 89 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సెలక్ట్ స్కిన్ క్లినిక్‌పై కేసు నమోదు

**జూబ్లీహిల్స్, జూలై 15, ప్రభాతవార్తః**
ఫిల్మ్‌నగర్‌లోని సెలెక్ట్ స్కిన్ క్లినిక్‌పై ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎం. సాత్విక మానస ఫిల్మ్‌నగర్‌లోని సెలెక్ట్ స్కిన్ క్లినిక్‌కు చికిత్స కోసం వెళ్లారు. కాగా అక్కడ పనిచేస్తున్న దినేష్ నిర్లక్ష్యంగా చికిత్స చేయడంతో గాయాలై రక్తస్రావమైంది. దీంతో ఆమె మానసిక వేదనకు గురయ్యారు. దీనికితోడు క్లినిక్ సిబ్బంది ఆమెను బయటకు వెళ్లనీయకుండా నిర్బంధించారు. జరిగిన సంఘటనపై బాధితురాలు ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### విద్యార్థుల మధ్య ఘర్షణ.. తలకు నాలుగు కుట్లు

**అత్తాపూర్ జూలై15,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్‌డిజి పాఠశాలలో ఇద్దరు 8వ తరగతి విద్యార్థుల మధ్య జరిగిన గొడవ తీవ్ర పరిణామాలకు దారితీసింది. స్టూడెంట్ సుభాష్, వెంకటరమణపై వాటర్ బాటిల్‌తో దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో వెంకటరమణ తలకు తీవ్ర గాయాలు కాగా, 4 కుట్లు వేసినట్లు బాధితుడి తల్లిదండ్రులు తెలిపారు.

## చాక్లెట్ల ఆశ చూపి బాలికపై అత్యాచారం...

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 15, ప్రభాతవార్త :**
తన ఇంట్లో చాక్లెట్లు బిస్కెట్లు ఉన్నాయని ఆశ చూపి బాలికపై పండ్ల వ్యాపారి అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్‌కి చెందిన బాలిక స్థానికంగా ఏడవ తరగతి చదువుతోంది. అయితే స్థానికంగా ఉండే రెహాన్ (28) బాలిక ఇంటి ముందు పండ్ల వ్యాపారం చేసేవాడు. ఎప్పటినుండో బాలికపై కన్నేసిన నిందితుడు మే నెలలో తన ఇంట్లో చాక్లెట్లు బిస్కెట్లు చాలా ఉన్నాయని నీకు ఇస్తానని నమ్మించి ఇంట్లోకి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఎవరికీ చెప్పొద్దని చెప్తే చంపేస్తానని బాలికను బెదిరించాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులకు చెప్పకపోవడంతో మరోసారి బాలికను వేధింపులకు గురి చేయడంతో జరిగిన విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు తెలియజేసింది. దీంతో బాధితురాలి తల్లిదండ్రులు కెపిహెచ్‌బి కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు నిందితుడైన రెహాన్‌పై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఇద్దరికి జైలు శిక్ష, ముగ్గురికి సామాజిక సేవ

**చిక్కడపల్లి, జూలై 15 ( ప్రభాతవార్త ) :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. బుధవారం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. ఏడుకొండలు తెలిపిన వివరాల ప్రకారం చిక్కడపల్లి పరిధిలో ఇటీవల జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 13 మంది వాహనదారులను బుధవారం నాంపల్లి ఎం.ఆర్. కాంప్లెక్స్‌లోని 10వ జేఎంఎఫ్‌సీ కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులకు నిబంధనలు తీవ్రంగా ఉల్లంఘించిన ఇద్దరు వ్యక్తులకు 3 రోజుల జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు. మరో ముగ్గురు నిందితులకు జరిమానాతో పాటు 2 రోజుల పాటు సామాజిక సేవ చేయాలని ఆదేశించారు. మిగిలిన ఎనిమిది మందికి భారీ జరిమానాలు విధించారు. న్యాయస్థానం ఈ కేసుల్లో నిందితుల నుంచి మొత్తంగా రూ. 76,700 జరిమానా వసూలు చేసింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తారని, ఇలాంటి వారిపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు ఈ సందర్భంగా హెచ్చరించారు.

### బైకుపై డ్రంక్ డ్రైవ్.. పట్టుకున్న పోలీసులు

**జూబ్లీహిల్స్, జూలై 15, ప్రభాతవార్తః**
బైకుపై మద్యం సీసా ఒక చేతిలో పట్టుకొని మరో చేతితో వాహనం నడుపుతూ సోషల్ మీడియాకు చిక్కిన నిందితుడిని ఖైరతాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. లక్డీకపూల్‌లోని ద్వారకా ప్యాలెస్ హోటల్ సమీపంలో ఒక వ్యక్తి బైకుపై డ్రంక్ డ్రైవ్ చేస్తుండగా కొందరు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. దీంతో ఖైరతాబాద్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసుకున్నారు. సైఫాబాద్ ట్రాఫిక్ పోలీసుల సహాయంతో ఖైరతాబాద్ పోలీసులు కలిసి బైకు నడిపిన వ్యక్తిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్లాపూర్ నెహ్రూనగర్‌కు చెందిన లోంక లక్ష్మణ్(32)గా గుర్తించారు. అతని వద్ద నుంచి బైకును స్వాధీనం చేసుకున్నారు. ఇలాంటి స్టంట్‌లో ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతాయని ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్ బి. వెంకటరెడ్డి తెలిపారు.